ప్రజాజ్యోతి
గురువారం 23 ఏప్రిల్ 2026
12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

మే -07 సాయంత్రం 5 గంటల లోపు కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి

మే -14న లాటరీ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక చేయబడును

3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి*

2





## పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను

# అందించడమే ప్రభుత్వ లక్ష్యం

2

ప్రజా ప్రభుత్వంలో విద్యకు ప్రథమ ప్రాధాన్యం,

ఎంజేపి గురుకుల పాఠశాలను సందర్శించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,

**ఎండపల్లి/వెల్గటూర్, ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి,**

ప్రజా పాలనలో ప్రభుత్వ విద్యపై విద్యార్థుల తల్లి తండ్రులకు మరింత నమ్మకం పెరిగిందనితల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్లు కార్పొరేట్ స్థాయి విద్య.లభిస్తుంది అని,రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులతో విద్యార్థుల ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాల్లో రోజురోజుకీ ప్రవేశాల సంఖ్య పెరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.



# నిత్యం తాగునీరు సరఫరా చేయాలి

ఈ వేసవిలో ఎక్కడా ఇబ్బంది రానీయవద్దు

తాగునీరు సరఫరా, పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

2

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ -22 (ప్రజాజ్యోతి)**

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో, అన్ని గ్రామాల్లో తాగునీరు నిత్యం సరఫరా చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేసవికాలం నేపథ్యంలో జిల్లాలో తాగునీరు సరఫరాపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, నీటి పారుదల శాఖ పబ్లిక్ హెల్త్ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మున్సిపాలిటీలు, అన్ని మండలాల వారీగా మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా లక్ష్యం.. ఎంత సరఫరా అవుతుంది.. స్థానికంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, మిషన్ భగీరథ ఏఈలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తాగునీరు సరఫరా కోసం ఇంకా ఏమి కావాలో ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి మున్సిపాలిటీ, గ్రామాల్లో తాగునీరు సరఫరా, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద

# సౌకర్యాలు కల్పించండి

కేంద్రాల వద్ద టార్పాలిన్ తప్పనిసరి

మండలాల్లో అధికారులు సంయుక్త తనిఖీలు చేయండి

రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి

కలెక్టర్ చిత్రా మిశ్రా

2



## బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్- 22 ప్రజా జ్యోతి;**202627 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మే 7 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.మూడవ తరగతిలో* లంబాడ బాలికలకు ఒకటి, బాలురకు ఒకటి, ఎరుకుల బాలురకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు.ఐదవ తరగతిలో* గోండు బాలురకు ఒకటి, 8వ తరగతి లో లంబాడ బాలికలకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందన్నారు.తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను మే 07 లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం లో సమర్పించాలని, వచ్చిన దరఖాస్తుల నుండి మే 14న లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9502664044, 9959914511 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నిత్యం తాగునీరు సరఫరా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వేసవి నేపథ్యంలో రానున్న 45 రోజులు చాలా కీలకమని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ ద్వారా లక్ష్యం మేరకు నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.మున్సిపాలిటీలోని ప్రతి వార్డు, విలీన ప్రాంతాలు, అన్ని మండలాల్లోని గ్రామాలు, చివరి ప్రాంతాలకు నీరు సరఫరాలో ఎక్కడా ఇబ్బంది రాకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు.నీటి టాంక్ లు, పైప్ లైన్ లలో లీకేజీ లేకుండా చూడాలని, ఇన్ టెక్ వెల్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్లలో మోటార్లు ఎప్పుడూ నడిచేలా ఏర్పాట్లు చేసుకోవాలని, ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్ట్ లో నీటి మట్టాన్ని పరిశీలిస్తూ.. ముందుకు వెళ్లాలని సూచించారు. నీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు వస్తే స్థానికంగా ఉన్న వనరులను వినియోగించాలని తెలిపారు. నీటిని రోజూ క్లోరినేషన్ చేయించాలని, ప్రతి పది రోజులకు ఒకసారి నీటి టాంక్ లు శుభ్రం చేయించాలని ఆదేశించారు. అమృత్ పథకం కింద జిల్లాలో మొదలు పెట్టిన ఓ హెచ్ ఎస్ ఆర్ ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. గడువులోగా పనులు పూర్తి చేసి.. వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా అధికార యంత్రం దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ అమరేందర్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, డీఆర్డీఓ గీత, సీపీఓ శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మంత్రి సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల



నిర్మాణం, సాంకేతిక విద్యను అందించడానికి ముందస్తు సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.రాష్ట్రంలోని ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ప్రభుత్వ లక్ష్యంతో విద్యార్థులకు అందించే ఆహార విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని డైట్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అంతేకాకుండా కాస్మెటిక్ చార్జీలను పెంచి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. చదువు ద్వారానే సమాజంలో మార్పులు వస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని అన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం పెరిగిందని ఇందుకు ఆన్లైన్ ద్వారా వస్తున్న దరఖాస్తులే నిదర్శనమని మంత్రి తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ వంతుగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నేతలు నాయకులు ,గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు , తదితరులు ఉన్నారు,

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద

# సౌకర్యాలు కల్పించండి

**చిగురుమామిడి/ ఏప్రిల్ 22; ప్రజా జ్యోతి:**యాసంగి ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం చిగురుమామిడి మండలం పీచుపల్లి, లంబాడిపల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్, ఆర్డీవో మహేశ్వర్, సివిల్ సప్లై ఆఫీసర్ నర్సింగరావు, డీఎం రజనీకాంత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగాకలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా వీలైనంత మేర ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోలు చేపట్టాలన్నారు. రైతులు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెడికల్ కిట్లు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, ఏఎన్ఎం సేవలు అందుబాటులో ఉండాలని అన్నారు. గత ఏడాది కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా ధాన్యం కొనుగేళ్ల గణాంకాలను పరిశీలిస్తూ ప్రస్తుత యాసంగి కొనుగోళ్లకు అదేవిధంగా సన్నద్ధం కావాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని, కొనుగోళ్ల రిజిస్టర్లు తనిఖీ చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని అన్నారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సమన్వయంతో కొనుగోలు పూర్తయిన ధాన్యం త్వరితగతిన మిల్లింగ్ కోసం వెళ్లేలా చూడాలని, కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని డీసీఎస్వోను ఆదేశించారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,తహసిల్దార్లు రమేష్, ఎంపిడివో విజయ్ కుమార్, వ్యవసాయ అధికారులు పూర్ణ చందర్, అయా గ్రామల సర్పంచ్ లు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





### బీజేపీ ఎస్సీ దళిత మోర్చా వీణవంక మండల అధ్యక్షుడిగా

## రమేష్ నియామకం

**వీణవంక, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి ):**వీణవంక మండలంలోని కొండపాక గ్రామానికి చెందిన కొలుగురి రమేష్‌ను భారతీయ జనతా పార్టీ ఎస్సీ దళిత మోర్చా వీణవంక మండల అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, పార్టీ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించడం ఆనందంగా ఉందన్నారు.

పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, దళితుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఎస్సీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వేణు ప్రసాద్, మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్, సర్పంచ్ దాట్ల వీరస్వామికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఇల్లందకుంటలో ఉద్రిక్తత

**ఇల్లందకుంట, ఏప్రిల్ 22 (ప్రజా-జ్యోతి):** ఇల్లందకుంట గ్రామంలో బుధవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఒకే కులానికి చెందిన రెండు వర్గాల మధ్య వ్యక్తిగత వివాదం రహదారిపై ఘర్షణకు దారితీసింది. ఇరు వర్గాల వ్యక్తులు ఒకరిపై ఒకరు దాడులకు దిగడంతో కొంతసేపు గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది.

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఇరు వర్గాలను చెదరగొట్టి శాంతి భద్రతలు పునరుద్ధరించారు. గొడవలో పాల్గొన్న వారిని గుర్తించి, మొత్తం 10 మందిపై కేసు నమోదు చేశారు.ఈ ఘటనపై భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్ 194 ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం. క్రాంతి కుమార్ తెలిపారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామంలో పోలీసుల పహారా ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. గ్రామస్తులు శాంతి భద్రతలను కాపాడాలని సూచించారు.



# గరుడ స్తంభం ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా



**ముస్తాబాద్, ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్-పోతుగల్ రోడ్డులో ఉన్న బ్రహ్మసూత్ర శివలింగం జంగమయ్య శివాలయంలో గరుడ స్తంభం స్థాపన కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల మధ్య కనుల పండుగగా జరిగింది. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ, వేద మంత్రాల నాదంతో ఆధ్యాత్మిక వాతావరణం అలరించింది.ఈ వేడుకలో స్థానిక ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మొత్తానికి ఈ గరుడ స్తంభం స్థాపన మహోత్సవం ముస్తాబాద్ ప్రాంతంలో ఒక ఆధ్యాత్మిక పండుగలా సాగి భక్తుల మనసులను హత్తుకుంది.గరుడ స్తంభం ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగాముస్తాబాద్-పోతుగల్ రోడ్డులో ఉన్న బ్రహ్మసూత్ర శివలింగం జంగమయ్య శివాలయంలో గరుడ స్తంభం స్థాపన కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల మధ్య కనుల పండుగగా జరిగింది. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ, వేద మంత్రాల నాదంతో ఆధ్యాత్మిక వాతావరణం అలరించింది.ఈ సందర్భంగా పండితులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా, గరుడ స్తంభాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. గ్రామస్థులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు పొందారు. మహిళలు మంగళహారతులు పట్టి, భక్తి గీతాలతో కార్యక్రమాన్ని మరింత శోభాయమానం చేశారు.గరుడ స్తంభం ప్రతిష్ఠాపనతో ఆలయానికి మరింత మహిమాన్వితత చేకూరిందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో స్థానిక ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తానికి ఈ గరుడ స్తంభం స్థాపన మహోత్సవం ముస్తాబాద్ ప్రాంతంలో ఒక ఆధ్యాత్మిక పండుగలా సాగి భక్తుల మనసులను హత్తుకుంది.



## వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):**తంగళ్ళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ స్వరూప తిరుపతి రెడ్డి,సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య నర్సయ్య మరియు నాయకులు. ఏఎంసీ చైర్మన్ స్వరూప తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రైతులు వరి ధన్యాన్ని కొనుగోలు సెంటర్లోనే అమ్మాలని దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. నర్సింగం గౌడ్జె లావణ్య నర్సయ్య,వంశీ,ఎండి. లలితరాములు,రాజు,భరత్ గౌడ్కుమారస్వామి,కిషన్,ఆనందం,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఇల్లంతకుంట ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహాసీల్దార్ ఆర్ సురేష్ ఏ ఎం సి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ ప్రారంభించి ధాన్యం కుప్పలు, తేమ శాతం పరిశీలించారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు.కోమటిరెడ్డి రెడ్డి అజయ్, తిరుపతి, కొమురయ్య,రోశాలు, సంతోష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

## పాఠశాల వార్షికోత్సవం



**వేములవాడ,ఏప్రిల్,22:ప్రజాజ్యోతి.:**చందుర్తి మండలం సనుగుల గ్రామ ప్రాథమిక పాఠశాలలలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఇందులో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకోసం మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి డి.ఎసీల ద్వారా ఉపాధ్యాయుల నియామకాలను చేపడుతుందని ఇంటర్నేషనల్ స్థాయికి తగ్గ పాఠశాలలు కళాకారులు ఏర్పాటు చేసి విద్యను అందిఅతున్నామని చదుకున్న పిల్లలకి ఉద్యోగ రంగాల్లో ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం ఇచ్చేలా కృషి చేస్తున్నమని అన్నారు లావణ్య అనిల్ స్వామి ముఖేష్ పాల్గొన్నారు

## వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**ముస్తాబాద్, ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండలంలోని పోతుగల్, ముస్తాబాద్, తెర్లుమద్ది, మొర్రాపూర్, గన్నవానిపల్లి, సేవాలాల్ తండా, వెంకట్రావుపల్లి, కొండాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈరోజు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు ( ఎం ఎస్ పి ) తేమ ధాన్యాన్ని విక్రయించి, ఆర్థికంగా లాభపడాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపడుతోందని, ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, డైరెక్టర్లు ప్రతాపరెడ్డి, క్యారం రాజు, కదిరి సత్య గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు మరియు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.



## ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం – ఉపసంహరణకు డిమాండ్

**ముస్తాబాద్, ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి):**కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మండల బీజేపీ నాయకులు బుధవారం ముస్తాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, తమిళనాడు ఎన్నికల నేపథ్యంలో బీజేపీపై విమర్శలు చేస్తూ ఖర్గే ప్రధాని మోదీని ఉద్దేశించి అనుచిత పదజాలం ఉపయోగించారని ఆరోపించారు. దేశ ప్రజల మద్దతుతో వరుసగా మూడుసార్లు ప్రధానమంత్రిగా ఎన్నికైన నాయకుడిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా, ఇటీవల బీజేపీ మరియు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు విమర్శించారు. ఖర్గే వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ కూడా స్పందించి తగిన చర్యలు తీసు



## జనగణన 20 27 సూపర్ వైజర్లు ఎన్యూమరే టర్లు బాధ్యతాయుతంగా జన గణన పూర్తి చేయాలి

**వేములవాడ,ఏప్రిల్,22:ప్రజాజ్యోతి.**జనగణన 2027ను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లు బాధ్యతా యుతంగా పూర్తి చేయాలని ము న్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అ న్నారు.జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, *సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సి స్టమ్* డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్ల కు వేములవాడ మున్సిపల్ కా ర్యాలయంలో ఆఖరి రోజు శిక్షణ కొనసాగుతుండగా, చైర్మన్ పు ల్కం రాజు జన గణనకు సంబం ధించిన కిట్లను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు పంపిణీ చేశా రు.వార్డులలో కుటుంబాల వివరాల సేకర ణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న కౌన్సిలర్లకు గాని వార్డ్ ఆఫీసర్లకు గాని కౌన్సిలర్లకు తెలుపగలరు. ఎండాకాలం నేపథ్యంలోఓఆర్ఎస్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్ వెంట తీసుకువెళ్లాలని సూచించారు. శిక్షణను సద్వినియోగం చేసుకో వాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించినమోదు చేయాలని అన్నారు.

## మద్యం సేవించి వడదెబ్బతో వ్యక్తి మృతి

**ధర్మారం(ధర్మపురి), ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి న్యూస్):**ధర్మపురి పట్టణ పరిసర ప్రాంతంలోని కమలాపూర్ ఫ్లాట్స్ వద్ద బుధవారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది.ఉదయం సుమారు 6 గంటల సమయంలో ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని సమాచారం అందడంతో ధర్మపురి సర్కిల్ ఇన్ స్పెక్టర్ రామ్ నరసింహారెడ్డి, సబ్ ఇన్ స్పెక్టర్ మహేష్ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.అప్పటికే ఆ వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించారు.పోలీసుల వివరాల ప్రకారం,మృతుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా చీరాల ప్రాంతానికి చెందిన యోహాన్ అలియాస్ మహేష్ (28)గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు.

## అంగన్వాడిలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :**తంగళ్ళపల్లి మండలం తాడూర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు అంగన్వాడి సెంటర్లో నేర్చుకున్న ఆట పాటల తో కూడిన విద్య గురించి మరియు ప్రైవేటుకు దీటుగా అంగన్వాడి సెంటర్లు ఎలా నడుస్తున్నాయని వివరించారు. పిల్లలకు శారీరకంగా మానసికంగా పిల్లల అభివృద్ధి అనేది అంగన్వాడీ కేంద్రాలలో నే జరుగుతుందని మరియు చిన్న కండరాల పెద్ద కండరాల అభివృద్ధి కూడా జరుగుతుంది అని తెలిపారు. పిల్లలను ముఖ్యంగా మొబైల్స్ కు దూరంగా ఉంచాలని మొబైల్ స్క్రీన్ నుంచి వచ్చే రేడియో తరంగాలు వలన పిల్లల కంటి చూపు పై మరియు మెదడుపై ఒత్తిడి పెరిగి శారీరకంగా అభివృద్ధి చెందకుండా మానసికంగా క్రుంగి పోతారు అని వచ్చే ఈ వేసవికాలంలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని అశ్రద్ధ చూపరదని తెలిపారు. గర్భిణీలకు శ్రీమంతలు, పిల్లలకు అక్షరాబ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రెడ్డిమల్ల సదానందం,ఉప సర్పంచ్ కోస్నిశ్రీధర్,అంగన్వాడి సుపర్ వైజర్ సౌజన్య,టీచర్స్ కొండికొప్పల పద్మ, పాశం సరళ,ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు వాసవి,స్రవంతి,అవంతిక, కావ్య,సుమలత,సునీత,లక్ష్మీ పాల్గొన్నారు.





## కాంగ్రెస్‌పై బీజేపీ ఆగ్రహం

**కథలాపూర్, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):** ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన తీవ్ర వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపాయి. ఖర్గే వ్యాఖ్యలపై నిరసనగా బుధవారం మండల కేంద్రంలో కథలాపూర్ బిజెపి నాయకులు ఖర్గే చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మల్యాల మారుతి మాట్లాడుతూ ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌ను బొందపెడతాం అంటూ ఓ స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్, ఉపాధ్యక్షులు జిల్లా సత్యం, బీజేవైఎం మండల అధ్యక్షులు ఆరే శివ, తెడ్డు మహేష్, కాసోజీ ప్రతాప్, ప్రసాద్, రాజేందర్, నవీన్, రాజం, రాంనాయక్, రాజేందర్, రాజేష్ పాల్గొన్నారు.



## వైభవంగా సీతరామచంద్ర స్వామి కల్యాణం

**కథలాపూర్, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):** దూలూరు గ్రామంలో సీతరామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. సాంప్రదాయ పద్ధతిలో ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజాగౌడ్ కూడా స్వామివారిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి స్వాగతం పలికి శాలువ కప్పి సన్మానించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. మార్కెట్ చైర్మెన్ నారాయణ రెడ్డి, సర్పంచ్ రజియా అజీమ్, ఉపసర్పంచ్ శ్రీకాంత్, కార్యదర్శి వైభవ్, వెగ్యారపు శ్రీహరి, ధనుంజయ్ రెడ్డి, హరిప్రసాద్, మేడిపల్లి రాజిరెడ్డి పాల్గొన్నారు.



## మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం

**మేడిపల్లి ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** మేడిపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మేడిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ మేడిపల్లి మండల శాఖ అధ్యక్షులు చిట్యాల సురేష్ మాట్లాడుతూ, ప్రపంచ దేశాలు కొనియాడుతున్న గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారిపై రాజకీయ కుట్రపూరితంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఇది క్షమించరాని చర్య అని అన్నారు. మల్లికార్జున ఖర్గే వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ భీమారం మండల అధ్యక్షులు నాగం శివకుమార్, సీనియర్ నాయకులు ఎస్.ఎన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గోస్కి మధు, మాజీ ఎంపిటిసి మేకల రాజు, నాయకులు వడ్లగట్ట గణేష్, చందా రమేష్, బాజోజి హనుమాన్ చారి, బద్దం జలపతి రెడ్డి, అల్లే రాజేష్, పల్లి వంశీ, సత్యనారాయణ, రాంచందర్ పాల్గొన్నారు.

# హిందూ సంఘటితము ద్వారా అఖండ భారతదేశం సుసాధ్యం

**స్వతి విద్యాపీఠం సంఘటన మంత్రి పతకమూరి శ్రీనివాసరావు**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లా**




ఇల్లంతకుంట ఉపమండల కేంద్రంలో ఇల్లంతకుంట ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు తుముకుంట మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి పరంధామ ఆశ్రమం శ్రీ శ్రీ శ్రీ పర బ్రహ్మ నందగిరి స్వామీజీ,మహిళా వక్త తెలంగాణ ప్రాంత మాతృ శక్తి సంయోజకి సిద్ధి శ్రీవాణి, ఆర్ఎస్ఎస్(రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) ప్రధానవక్త తెలంగాణ ప్రాంత సరస్వతీ విద్యాపీఠం సంఘటన మంత్రి పతకమూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని వివరించారు. మహిళా వక్త సిద్ధి శ్రీవాణి మాట్లాడుతూ కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు. హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని,హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా ఆర్ఎస్ ఎస్ తెలంగాణ ప్రాంత సరస్వతి విద్యాపీఠం సంఘటన మంత్రి పథకమూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన కొరకు ఆర్ఎస్ఎస్. స్థాపన జరిగిందని చెప్పారు. పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత,స్వదేశీ పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరము పాటించాలని పేర్కొన్నారు. సమ్మేళనంలో విద్యార్థులచే వేయబడిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నవి.సామూహిక భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా, కోలాహలంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కరినగర్ జిల్లా సహ శారీరక్ ప్రముక్ ఎలిగేటి వంశీ,కరినగర్ జిల్లా పర్యావరణ ప్రముక్ బత్తిని ఆంజనేయులు, కమిటీ ప్రధాన కార్యదర్శి ఈదుల రవీందర్ రెడ్డి , కోశాధికారి నార్ల రామ్ కిషన్, ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు, జంగంరెడ్డి పల్లె గ్రామ సర్పంచ్ పందుగ సునీత తిరుపతి, అనంతారం గ్రామ సర్పంచ్, వోల్లాల రజిత వెంకటేశం నిర్వహణ సమితి సభ్యులు కాసుపాక కిషన్, ఎగుర్ల శ్రీనివాస్, నాగ సముద్రాల బాలకృష్ణ, అక్కెం నాగరాజు, డాక్టర్ జగన్ మోహన్ రావు, మూగు నాగరాజు శర్మ,రామ్ సేటు, బొల్లం ధనుంజయ్ , దొంతుల శంకర్, రేగుల కార్తీక్, జలపతి రెడ్డి, నార్ల దినేష్, బత్తిని స్వామి, పందుగ వెంకటి,సార శశికాంత్,అన్నాడి నవీన్ పాల్గొన్నారు.

# రైతన్న కోసం సంక్షేమ పథకాలు

**మంథని, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్ని వర్గాల ప్రజలతో పాటు దేశానికి అన్నం పెట్టే రైతన్న కోసం దేశం గర్వించే రీతిలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు.. ఈ సందర్భంగా మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంట సాగుచేసిన రైతును అగ్రభాగాన నిలుపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇందులో భాగంగా రైతులు పండించిన ధాన్యాన్ని రైతులు అమ్ముకోవడానికి ఇబ్బంది పడకుండా ఊరూరా



కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, నాయకులు ఎలిగేటి నరేష్, దొరగోర్ల స్వప్న, రెండ్ల స్రవంతి కృష్ణమూర్తి, కొండ మహేందర్, కుడుదుల సత్యనారాయణ, మహదేవ్, సంతోష్, కీర్తి సాయి, బెజ్జంకి చిన్న మల్లయ్య, మానేం రాజేందర్, లచ్చన్న, లింగయ్య, సుంకరి బాపు, పొట్ల రవి, కాశీపేట వెంకటస్వామి, రైతులు, ప్రజాప్రతినిధులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**కథలాపూర్, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):** మండలంలోని తకళ్ళపెల్లి ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూపెల్లి రాజగంగారం, ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బుధవారం ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారుపాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తోందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు అల్పాహారంతో పాటు పాలు ఇవ్వనుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రాజగంగారం కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లలను చేర్పించండి

**ఎండపల్లి, ఏప్రిల్ 22,,ప్రజా జ్యోతి**

ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించండి అని నాణ్యమైన విద్యా అందుతుంది అని ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి అన్నారు,ప్రభుత్వ పాఠశాలల్లో బడి ఈడు పిల్లల నమోదు కొరకై,విద్యార్థుల సంఖ్యను పెంచడంతోపాటు చదువుకు దూరమైన పిల్లలను బడిలో చేర్పించడమే లక్ష్యంగా విద్యాశాఖ చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు,మండలంలోని గుల్లకోట గ్రామంలో




బుధవారం రోజున ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీత, చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ, విద్యార్థులను పాఠశాలలో చేర్పించేలా,తల్లిదండ్రులను ప్రోత్సహిస్తూ ఉపాధ్యాయ బృందం ఇంటింటికి వెళ్లి, విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు,ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు సమతుల్య ఆహారం, ఉచితంగా నాలుగు రకాల రంగురంగుల దుస్తులు విద్యాధికులు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన రాష్ట్రంలోనే ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీత రాజిరెడ్డి నిర్వహణలో అందిస్తున్న నాణ్యమైన విద్య, విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను, తల్లిదండ్రులకు వివరించి పెద్ద సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలో చేరేలా, ప్రోత్సహిస్తున్నారు, ఆటపాట్ల ద్వారా విద్యా బోధన విజ్ఞాన విహారయాత్రలు ప్రత్యక్ష అనుభవాల ద్వారా విద్యా బోధన వనమహోత్సవం పలు సాంస్కృతిక కార్యక్రమాలు , నిర్వహిస్తూ,ప్రత్యేక కార్యక్రమాలతో ఆకట్టుకుంటు రాష్ట్రంలోనే ఉత్తమ ప్రాథమిక పాఠశాలగా పేరుగాంచిందని ,పూర్వ ప్రాథమిక తరగతి నిర్వహిస్తూ జిల్లాకే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు, సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, రమాదేవి ,మాలతి, నరేష్ కుమార్,కృష్ణారెడ్డి, ప్రశాంత్, శ్రీలత,పూర్వ ప్రాథమిక శిక్షకురాలు శిరీష,విద్యార్థులు తల్లి దండ్రులు, పాల్గొన్నారు,

# *కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**గొల్లపెల్లి ఏప్రిల్ 22 ప్రజాజ్యోతి** గొల్లపెల్లి మండలం ఇస్రాజ్ పల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు బుధవారం గొల్లపల్లి మండలం ఇస్రాజ్‌పల్లె గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని మంత్రి అన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించామని మంత్రి తెలిపారు గత ప్రభుత్వ కాలంలో తప్ప తాలు పేరుతో క్వింటాల్ కు నాలుగు నుంచి ఐదు కిలోల వరకు కోతల విధించేవారని మంత్రి అన్నారు మధ్యవర్తుల దోపిడీ లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా కొనుగోలు కేంద్రాల్లో చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ఎమ్మార్వో మజీద్ గొల్లపెల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి చిర్ర గంగాధర్ కొండా వెంకటేష్ గౌడ్ రెవెల్లి సత్యనారాయణ గౌడ్ బుర్ర బుమన్న గౌడ్ లంబ లక్ష్మణ్ ఈర్నాల రాజేశ్వర్ కాసారపు ప్రవీణ్ గౌడ్ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులు పాల్గొన్నారు.

## సర్కారు బడికే సర్పంచ్ కుమారుడు



**కథలాపూర్, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):** మండలంలోని ఇప్పపల్లి ప్రభుత్వ పాఠశాలలో గ్రామంలో "మన బడి - మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంభ నవీన్ మాట్లాడుతూ, నర్సరీ నుండి 5వ తరగతి వరకు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం వంటి అనేక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుజాత రంజిత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కాగా ఇటీవల తక్కళ్ళపెల్లిలో సర్పంచ్ భూపెల్లి రాజగంగారం ప్రైవేట్ వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అంటూ తీసుకున్న నిర్ణయం నేడు ఇప్పపెల్లి సర్పంచ్ నవీన్ తోడు అవ్వడంతో పల్లెల్లో ప్రభుత్వ పాఠశాలల బాట పట్టేదిశగా చైతన్యాన్ని, ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంపొందిస్తున్నారు.



## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ

**కొడిమ్యాల,ఏప్రిల్ 22,(ప్రజాజ్యోతి):** మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు బుధవారం మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగవ్వ మాట్లాడుతూ కూలీలు గ్రామాభివృద్ధికి కీలకమని తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండు రాజ్ కుమార్, కార్యదర్శి శరత్ చంద్ర, వార్డు సభ్యులు చెల్ల వెంకటి, ఈజీఎస్ క్లస్టర్ ఇంచార్జీ శ్రీనివాస్, కోమీరే తిరుపతి, గుండు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ



**ఎండపల్లి, ఏప్రిల్ 22, ప్రజా జ్యోతి,** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని రాజక్కపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కుశన పల్లి శ్రీనివాస్ మంగళవారం విద్యుత్ షాక్ తో మృతి చెందగా, విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి మోకేనపల్లి సతీష్ బాధిత కుటుంబాన్ని బుధవారం రోజున వారి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు,వీరి వెంట ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తాటి నాగరాజు వార్డు సభ్యులు చెన్న అంజయ్య, చెన్న ప్రేమ్ సాగర్, బచ్చల వినయ్, ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు

## వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



**ఎండపల్లి, ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి :**కాలజ్ఞాని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది, జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం రోజున ప్రముఖ పూజారి ఇనుగుర్తి రామయ్య ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించగా, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సింహరాజు లక్ష్మణాచారి సమక్షంలో, వీరబ్రహ్మేంద్ర స్వామి భక్తులతో బుధవారం రోజున ఆలయం కిటకిటలాడింది, ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి విశేష పూజలు కాలజ్ఞాన పట్టణం భక్తుల కోలాహల మధ్య కళ్యాణోత్సవం నిర్వహించారు, గ్రామం నుండే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, అనంతరం వచ్చిన భక్తులకు దాతల సహకారంతో అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో, గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గొల్లపెల్లి సత్యం, గౌడ్, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, బ్రహ్మంగారి భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు



## వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**కొడిమ్యాల,ఏప్రిల్ 22,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంతోపాటు చెప్యాల, రామకిష్టాపూర్ గ్రామాలలో ఐకెపి, ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం రోజున ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు మల్లేశం, జీవన్ రెడ్డి, మహేష్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల నిర్వహణపై మార్కెటింగ్ కమిటీ సభ్యులకు శిక్షణ



**మేడిపల్లి ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి:**ఉమ్మడి మేడిపల్లి మండల పరిధిలోని ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు సంబంధించి మార్కెటింగ్ కమిటీ సభ్యులకు, బుక్ కీపర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కొనుగోలు కమిటీ సభ్యులు నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ కేంద్రాలను సక్రమంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం A గ్రేడ్ ధాన్యానికి ₹2389, కామన్ గ్రేడ్ ధాన్యానికి ₹2369 లభిస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, ఆర్‌బి ప్రవీణ్, ఏపిఎం శంకర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఓబిలు, సీసీలు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, వీఓఏలు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో పోషణ పక్వాడా

**కొడిమ్యాల,ఏప్రిల్ 22,(ప్రజాజ్యోతి):** మండలం దమ్మయపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ పీట్ల అనూష హాజరై తల్లులనుద్దేశించి మాట్లాడుతూ సరైన పోషకాహారం తీసుకోవాలని, పిల్లలకి మొబైల్ వాడకం తగ్గించాలని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు బొజ్జ రమ్య, అంగన్వాడి టీచర్ మల్లీశ్వరి,తదితరులు పాల్గొన్నారు.



# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**తిమ్మాపూర్ ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):**రైతులు యాసంగి ధాన్యం దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్‌గౌడ్ అన్నారు. గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు అందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మద్దతు ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తామని, సన్నపు వడ్లకు అదనపు బోనస్ అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శివనాగేందర్‌రెడ్డి, పొరండ్ల పీఏసీఎస్ సీఈవో మదన్ శ్రీనివాస్,అర్జుల సత్యనారాయణ రెడ్డి, తొడుపునూరి రాజు, అనగోని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మేడి అంజయ్య,దుర్గం జంపయ్య,కోలకని రాజయ్య,మాచెర్ల ఎల్లయ్య,నాంపల్లి తిరుపతి,కలిపాక మధు, ననగొండ నరసింహ స్వామి, శనగొండ కనకయ్య, నాంపల్లి అంజయ్య, నాంపల్లి శంకరయ్య, తల్లపెల్లి కొమురయ్య, బినపెల్లి బాలయ్య, దరిపెల్లి రవీందర్, నాంపల్లి శ్రీనివాస్, కొలిపాక స్వామి, పారునంది కిషోర్, బిన్నపెల్లి సంపత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి ):** సుడా ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మరియు మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని, కొత్త పనులకు టెండర్లు పిలవడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాజీవ్ చౌక్‌లో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం, చౌక్ సుందరీకరణ పనులు, ఐడిఎస్ఎంటి, వర్టికల్ గార్డెన్లు తదితర పనులను మే 21లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మే 21న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథుల చేత ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఎస్ఈ రాజ్‌కుమార్, ఈఈ శివానంద్, డిఈఈలు రాజేంద్ర ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఏఈఈలు సతీష్, సతీష్ పాల్గొన్నారు.

## సఫాయి కార్మికురాలి కుటుంబానికి అండగా గ్రామ సర్పంచ్



**ఇల్లంతకుంట ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రం ఇల్లంతకుంట గ్రామ పంచాయతీలో సఫాయి కార్మికురాలుగా విధులు నిర్వహిస్తున్న సొల్లు తార కుటుంబానికి చెందిన సొల్లు నర్సయ్య గతంలో గ్రామ పంచాయతీలో చాలా కాలం సఫాయి కార్మికుడిగా పనిచేసి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సర్పంచ్ మామిడి రాజు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అలాగే బాధిత కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడే ఉద్దేశంతో రూ.15,000 మరియు 50 కిలోల బియ్యం అందజేశారు. నాగరాజ్ శర్మ, సుశీల, మామిడి శ్రీనివాస్, రాకం సుమన్, అంతటి శ్రీకాంత్ గౌడ్రపు, చంద్రశేఖర్, కారోబర్ నర్సయ్య, సిబ్బంది రాము, బాబు పాల్గొన్నారు.

## కాళేశ్వరం తీర్పులో ఎవరికీ క్లీన్ చిట్ లేదు:

### ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి )**

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పులో ఎవరికి క్లీన్ చిట్ ఇవ్వలేదని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో నోటీసులు ఇవ్వని కారణంగా కమిషన్ చేసిన రిమార్క్స్ ఇన్ఆపరేటివ్‌గా ఉంటాయని సూచించిందని, ఇది పూర్తిగా ప్రొసీజరల్ అంశమని వివరించారు.హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు ఎలాంటి అడ్డంకి కాదని, తదుపరి విచారణ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.పూర్తి తీర్పును సమగ్రంగా పరిశీలించిన తరువాత ప్రభుత్వం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలు ప్రజల కళ్లముందే బయటపడ్డాయని, 2023 అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజ్‌లో ఏడో బ్లాక్ కుంగిపోయిన ఘటన అందుకు ఉదాహరణ అని చెప్పారు. లక్ష కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రాజెక్టు కొద్ది కాలంలోనే కుంగిపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, రాష్ట్ర విజిలెన్స్ కమిషన్, అలాగే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలు ప్రాజెక్టులో జరిగిన లోపాలను స్పష్టంగా బయటపెట్టాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి లేఖ రాసిందని, గత సంవత్సరం సెప్టెంబర్ 1న ఈ కేసును సీబీఐకి అప్పగిస్తూ జీఓ మరియు నోటిఫికేషన్ జారీ చేసినట్టు వెల్లడించారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణం పన్నుల వసూళ్లు

**తాగునీటి సరఫరాపై అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ సమీక్ష**



**భీమారం, ఏప్రిల్ 22,(ప్రజాజ్యోతి )** భీమారం మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం సకాలంలో లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతున్నదీ లేదీ అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి త్వరగా గృహప్రవేశం చేయాలని సూచించారు.అనంతరం భీమారం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ గృహ నిర్మాణం, పనుల నాణ్యత, పనుల వేగవంతం, పన్నుల వసూళ్లు, తాగునీటి సరఫరా, పంచాయతీరాజ్ పనులు, ఈజీఎస్ పనులు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సాంకేతిక, పరిపాలనా సహకారం అందించాలని సూచించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు.అదేవిధంగా గ్రామపంచాయతీల ఆర్థిక స్థితి బలోపేతానికి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పంచాయతీరాజ్ పనులు, ఈజీఎస్ పనులు సమన్వయంతో నిర్వహించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాలను అధికారులు ఫీల్డ్ స్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టి ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా కృషి చేయాలని తెలిపారు.ఎంపీడీవో నీరజ, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన



**కొడిమ్యాల,ఏప్రిల్ 22,(ప్రజాజ్యోతి-):**మండలం గౌరాపూర్ గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు .ఈ సబ్‌స్టేషన్ ద్వారా రైతులు, గృహ వినియోగదారులు, చిన్న పరిశ్రమలకు నిరంతర విద్యుత్ అందుతుందని,విద్యుత్ సమస్యలకు ఇది శాశ్వత పరిష్కారంగా మారుతుందని అన్నారు.రూ.2 కోట్ల 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ సబ్‌స్టేషన్ ద్వారా పరిసర ఐదు గ్రామాలకు విద్యుత్ సరఫరా మెరుగుపడనుంది. సుమారు 3,039 మంది వినియోగదారులు లబ్ధిపొందనున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బండ శ్రీనివాస్ రెడ్డి,సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, మండల అధ్యక్షుడు కదారి మల్లేశం, మాజీ ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, రవీందర్ రెడ్డి, తహసిల్దార్ నరేష్, విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా అశోక్

**జమ్మికుంట,ఏప్రిల్22 ( ప్రజాజ్యోతి ) :** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మ్యాకమల్ల అశోక్ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ ఇటీవల కాంగ్రెస్ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కార్యదర్శిగా నియమించబడిన అశోక్‌ని బుధవారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఘనంగా సన్మానించారు. కోటి, సుంకరి రమేష్, సదయ్య, ఎగేటి కుమార స్వామి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరుశురాం రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివారెడ్డి, సాయిని రవి, మేకమల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి

**రామడుగు, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** జీవితంలో ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని రామడుగు మండల విద్యాధికారి రంగనాథ శర్మ అన్నారు.మండలంలోని గోపాల్ రావు పేట గ్రామంలో అక్షర పాఠశాలలో అన్వల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన,ఐఐటీలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రంగనాథ శర్మ బహుమతులను,మెడల్స్, సర్టిఫికెట్లను అందించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు జీవిత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని అన్నారు. తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మిలకుల మునిందర్,విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ మహోత్సవం



**గంభీరావుపేట ఏప్రిల్ 22 (జాజ్యోతి):** గంభీరావుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గజసింగవరం పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, గ్రామ సర్పంచ్ ఉమా రెడ్డి విమల శంకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మాలోతు రవి పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రధాన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అధ్యక్షతన అట్టహాసంగా కార్యక్రమం ప్రారంభించారు.విద్యార్థుల సంఖ్య పెంచడంలో కీలకపాత్ర వహించిన గ్రామస్తుల పై హర్షం వ్యక్తం చేశారు. పిల్లలు చేసిన నృత్యాలు, ఆక్టివిటీ లు ప్రైవేటు మరియు కార్పొరేట్ స్థాయిలో కంటే ఎక్కువగా ఉన్నాయని విద్యార్థులను మెచ్చుకున్నారు .గతంలో లాగానే ముందు ముందు కూడా పాఠశాలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని పాఠశాల ఉద్దేశించి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. మిగతా కొద్దిమంది ప్రైవేట్ పాఠశాలలోకి వెళ్లే వారిని కూడా మన పాఠశాలకు తెప్పించుటలో అందరు భాగస్వామ్యులు కావాలని చెప్పారు. విమల, గంగారం, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బాల ఎల్లయ్య, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సోమిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలోత్ రవి, ఉపాధ్యాయులు పాశం తిరుపతి రెడ్డి, ఎర్ర అంజయ్య, ఎర్ర సత్యనారాయణ,శాంత,ఉప సర్పంచ్ భాస్కర్ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముచ్చ కిషన్, వార్డు సభ్యులు, విద్యా వాలంటీర్లు ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల విద్యార్థుల అద్భుత ఫలితాలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష*
- విద్యార్థులు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలి*



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి;** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో మైనారిటీ గురుకుల విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* అభినందించారు.ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,* విద్యార్థులు సాధించిన ఫలితాలు జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి విద్యార్థిని వారి ఫలితాల గురించి అడగగా, విద్యార్థులు తమ మార్కులను వివరించారు. శ్రీ శాంతి 482/500, షీబా 480/500 మార్కులు సాధించినట్లు తెలిపారు. చంద్ర వైష్ణవి 491/500 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించి, TGMREISలో 1వ స్థానం పొందినట్లు పేర్కొన్నారు.కె. హర్షిత 485/500 మార్కులు సాధించగా, సువర్ణ రాణి 943/1000, నస్రీన్ 891/1000 మార్కులు సాధించినట్లు తెలిపారు. లక్ష్మీ ప్రసన్న 981/1000 మార్కులతో TGMREISలో 2వ స్థానం పొందినట్లు, అఖిల 973/1000 మార్కులు సాధించినట్లు చెప్పారు. శివ సంజన మరియు శ్రీ హర్షిత ఇద్దరూ 455/470 మార్కులు సాధించగా, నిదా కౌనిన్ 990/1000 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. మనోగ్న 436/440 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించగా, రిష్మా 964/1000 మార్కులు సాధించినట్లు వివరించారు. విద్యార్థులు సాధించిన ఈ ఫలితాలు రాష్ట్ర స్థాయిలో కూడా మంచి గుర్తింపు తీసుకువచ్చాయని కలెక్టర్ తెలిపారు.క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత స్థానాలు సాధించవచ్చని ప్రోత్సాహం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ,పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు

**మంథని, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** మంథని పట్టణంలోని రాజగృహాలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బుధవారం మహదేవ్ పూర్ మండలం పల్గులు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మహదేవ్ పూర్ మండలం పల్గులు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మహిళ ఉపాధ్యక్షురాలు మేకల పద్మ, మహిళా నాయకులు లావణ్య, స్వప్న, దుర్గక్క నాయకులు పానెం రాకేష్, పసుల సమ్మరాజు, పానెం రాజయ్యలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**మంథని, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** మంథని మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు గంగపురి ప్రభుత్వ పాఠశాలలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ మద్దికట్ల స్రవంతి చేతుల మీదుగా ప్రారంభించారు.మహిళలకు ఉపాధి అవకాశాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు.ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు పోతరబోయిన శ్రీలత, మారుపాక నిహారిక, వేముల లక్ష్మి, జంబోజు శ్రీమతి సమ్మయ్య, ప్రజాప్రతినిధులు, మహిళలు, మెప్మా ఆర్పిస్, యువతులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం

**వేములవాడ,ఏప్రిల్,22:ప్రజాజ్యోతి.** వేములవాడ నియోజకవర్గ పరి ధిలోని వేములవాడ అర్బన్ మం డలం మారుపాక చంద్రగిరి, సంక పెల్లిగ్రామాలలోవరిధాన్యంకొనుగోలుకేంద్రాన్నివేములవాడమార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారురైతులు కొనుగోలు కేంద్రాలను స ద్వినియోగం చేసుకోవాలనిసూచించారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమి టీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్లు దైత కుమార్, ఖమ్మం గణేష్, కత్తి కనకయ్య, విద్యాసా గర్, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు పిల్లి కనకయ్య, ఆయా గ్రామా ల సర్పంచులు, వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొ న్నారు

## విద్యార్థి దశలో కష్టపడితే
# జీవితమంతా సుఖ సంతోషాలే



**మంథని, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** విద్యార్థి దశలో ఏకాగ్రతతో ఇష్టపడి చదువుకుంటే జీవితమంతా సంతోషమయంగా ఉంటుందని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించి కళాశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన గుండోజు శ్రీజ, పెండ్యాల శ్రీనిధి, ప్రైవేట్ కాలేజీలో చదివిన కొండ్ర అశ్విత్ గౌడ్ లను మంథని మున్సిపల్ పాలకవర్గం తరపున మంథని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులు అభినందించి బుధవారం ఘనంగా సన్మానించారు. ఉన్నత చదువులు చదివేందుకు, జీవితంలో స్థిరపడేందుకు ఇంటర్మీడియట్ రెండవ మెట్టు అని అన్నారు. ఆరంభంలోనే తప్పటడుగు వేస్తే అది భవిష్యత్తును దెబ్బతీస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా వార్షిక పరీక్షలకు, పోటి పరీక్షలకు అన్ని విధాలా సంసిద్ధులు కావాలని సూచించారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథని నియోజకవర్గం సరస్వతీ నిలయంగా మారిందన్నారు. గుండోజు శ్రీజ, పెండ్యాల శ్రీనిధి, కొండ్ర అశ్విత్ గౌడ్ లు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించి మంథని పేరును విశ్వవ్యాప్తం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎన్. మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక సభ్యులు నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, మారుపాక నిహారిక, పెంటరి రాజు, వేముల లక్ష్మి, యేల్లంకి వంశీధర్, విద్యార్థుల తల్లిదండ్రులు పెండ్యాల రామ్ కుమార్, గుండోజు భాస్కర్, కొండ్ర నాగరాజు లు పాల్గొన్నారు.

## డ్రాయింగ్ బుక్స్, స్కెచ్ పెన్నులు , కుక్కర్ ను
# అందించిన కార్పొరేటర్ మాసం గణేష్




**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 22( ప్రజాజ్యోతి ):**ఐసిడిఎస్ పోషన్ పక్వాడలో భాగంగా కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు కోతి రాంపూర్ సెక్టార్, పోచమ్మ వాడ అంగన్వాడి సెంటర్లో డొనేషన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ మాసం గణేష్కార్పొరేటర్ హాజరై డొనేషన్ డే ను పురస్కరించుకొని పిల్లలకు డ్రాయింగ్ బుక్స్, స్కెచ్ పెన్నులు , అంగన్వాడి కేంద్రంలో వంటకు అవసరమైన కుక్కరు ను అందజేశారు.అంగన్వాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్ కోసం ఎంతో అవసరమని , పిల్లలను క్రమంగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల పనితీరు అభినందనీయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ ఎస్ అరుణ మాట్లాడుతూ అంగన్వాడీలో పిల్లలు ఆటపాటల ద్వారా విద్య నేర్పిస్తారని, అంగన్వాడీ కేంద్రాలు ప్రైవేటు కంటే దీటుగా పనిచేస్తున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలన అంగన్వాడి కేంద్రానికి పంపించాలని సూచించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో లభిస్తున్న అన్ని రకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రోగ్రాంలో అంగన్వాడి టీచర్ సరూప , ఆయా , పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు .



## కవ్వంపల్లికి కృతజ్ఞతలు తెలిపిన సంపత్

**తిమ్మాపూర్ ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):-**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియామకమైన తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీకి చెందిన దావు సంపత్ రెడ్డి మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించిన పార్టీ కరీంనగర్ జిల్లా కమిటీలో సంపత్ రెడ్డికి చోటు లభించింది. ప్రాముఖ్యంగల జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి రావడంపై సంపత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ తన పేరును సిఫారసు చేసిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను హైదరాబాద్ లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గోగూరి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాచర్ల శ్రీనివాస్, మొండయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో వీడ్కోలు కార్యక్రమం

**వేములవాడ,ఏప్రిల్,22:ప్రజాజ్యోతి.** చందుర్తి మండలంలోని మరిగడ్డ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల లో ఘనంగా ఐదవతరగతి వి ద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎక్కువ రోజు లు పాఠశాలకు హాజరైన విద్యార్థులకు మెడల్స్ బహూకరణ చేయడం జరిగింది. ఐదవ తర గతి విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలతో, ఉపాధ్యాయులతో మరియు తమ తోటి విద్యార్థు లతో గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక నృత్యా లతో పాటు కొన్ని ప్రత్యేక నైపు ణ్యాల ప్రదర్శణ చూపరులను ఆక ట్టుకున్నాయి సర్పంచ్ దూదిమనీషా శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు భార్గ వి, ఉపాధ్యాయులు రామస్వా మి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ జయ, అంగన్ వాడి ఇన్ స్ట్రక్టర్ విజయలక్ష్మి ,తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనవి జయం చేశారు.

## గృహప్రవేశ వేడుకల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి

**ముస్తాబాద్, ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి ):**ముస్తాబాద్ మండలంలో జరిగిన పలు గృహప్రవేశ కార్యక్రమాల్లో భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పాల్గొన్నారు. బుధవారం ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో మాజీ మండల అధ్యక్షులు తాండ రాంగోపాల్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై, వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ, కొత్త ఇల్లు నిర్మించుకోవడం ప్రతి కుటుంబానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొన్నారు. గృహ యజమానులు సుఖసంతోషాలతో జీవించాలని, వారి కుటుంబాలు ఆనందంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.



# కరీంనగర్‌లో ఆర్టీసీ బస్సు, లారీ ఢీ

- డ్రైవర్‌తో పాటు ఐదుగురికి తీవ్ర గాయాలు



**కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:** కరీంనగర్‌లో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కోతి రాంపూర్ బైపాస్ వద్ద అతివేగంగా వెళ్తున్న ఆర్టీసీ బస్సు అదుపు తప్పి ముందుగా డివైడర్‌ను ఢీకొని, అనంతరం ఎదురుగా వస్తున్న లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా ధ్వంసమై భయానక దృశ్యాన్ని సృష్టించింది. ప్రమాద సమయంలో బస్సులో ఉన్న ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో బస్సు డ్రైవర్‌తో పాటు ఐదుగురికి తీవ్రమైన గాయాలు కాగా పలువురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం బస్సు అధిక వేగంతో ప్రయాణించడమే ప్రమాదానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. డివైడర్‌ను ఢీకొట్టిన వేగం దృష్ట్యా బస్సు నియంత్రణ కోల్పోయినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఆర్టీసీ కార్మికుల సమ్మె ప్రభావం కూడా ఈ ప్రమాదంపై చర్చకు దారి తీసింది. సమ్మె కారణంగా అనుభవం లేని ప్రైవేట్ డ్రైవర్లతో బస్సులు నడిపిస్తున్నారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నాకు దిగారు. అనుభవం లోపం వల్లే ఈ ప్రమాదం జరిగిందని వారు ఆరోపిస్తున్నారు. మరోవైపు, ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు ప్రభుత్వం పై విమర్శలు గుప్పిస్తున్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే 45 రోజుల కిందటే నోటీసులు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని అందుకే సమ్మెకు దిగాల్సి వచ్చిందని ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సర్పంచ్ ఆర్థిక సహాయం అందజేత



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్ నగర గ్రామంలో ఒక పేద యువతి వివాహానికి ఆ గ్రామ సర్పంచి చిర్రం నాగరాజు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందించగా అండగా నిలిచాడు. పేదరిక కుటుంబంలో చెందిన జహీరా పెద్ద కూతురు వివాహం కొరకు వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రోద్ద రామచంద్రం, పంతంగి మల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



**వేములవాడ, ఏప్రిల్, 22:- ప్రజాజ్యోతి** :వేములవాడ రూరల్ మండలం మంగళ్లపల్లి గ్రామంలోఅంగన్వాడి లో గ్రాడ్యుయేషన్డే ప్రోగ్రాం మంగళపల్లి గ్రామంలో అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే చేయడం జరిగింది పిల్లల తల్లితండ్రులు అంగన్వాడి సూపర్వైజర్ కనకమ్మ ఖమ్మం హెచ్ఎం ప్రశాంత్ సునీత, లావణ్య టీచర్లు అంగన్వాడీ టీచర్ శారద ఆయమ్మలు అంగన్వాడి పిల్లలు అందరూ కలిసి పెద్దసంఖ్యలో పాల్గొని ప్రోగ్రాం విజయ వంతం చేశారు



## అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ వెలుగులు

**గంభీరావుపేట ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట గ్రామంలో బుధవారం అంగన్‌వాడి కేంద్రాలు నెం. 02 , 09లకు 2 మీటర్లు మంజూరు చేసి మీటర్లు బిగించడం జరిగిందని, అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించే పనుల దిశగా మీటర్, మీటర్ బాక్స్ , సర్వీస్ వైర్ , ఎంసీబీ , స్విచ్ బోర్డు , ఎర్తింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు . పనులు కొనసాగుతున్నాయని ఇవి పూర్తిగా ఉచితమని చెప్పారు .విద్యుత్ వెలుగులతో అంగన్వాడి కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు తదితర పరికరాలు సక్రమంగా పనిచేయడంతో పిల్లలు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించగలుగుతున్నారని ఎస్ఈ వేణు మాధవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ వెంకటరమణ, చంద్రమౌళి , ఏడిఈ శ్రీనివాస్, ఏ ఈ శ్రీనివాస్, ఆనంద్, వార్డు సభ్యులు ఏగదండి స్వామి, విద్యుత్ అధికారులు దేవరాజ్, దిలీప్ ,సతీష్‌లు పాల్గొన్నారు.

## విద్యా సంవత్సరం ముందు హాస్టళ్లు, గురుకులాల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలి

**సుల్తానాబాద్‌లో ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే హాస్టళ్లు, గురుకులాల్లో చేపట్టిన అన్ని మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న వెల్ఫేర్ వీక్ సందర్భంగా బుధవారం ఆయన సుల్తానాబాద్ ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో డోర్లు, కిటికీల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాలను అదే రోజు సాయంత్రం వరకు సమర్పించాలని సూచించారు. అవసరమైన బడ్జెట్ విడుదలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని స్పష్టం చేశారు. పాఠశాలలోని కంప్యూటర్ ప్రయోగశాల, భోజనశాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, వంటగది పరిసరాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఆహారం నిల్వ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలపై బిజెపి నాయకుల ఆగ్రహం

**కోనరావుపేట, ఏప్రిల్.22(ప్రజాజ్యోతి)** భారత ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కోనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శించి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అత్యంత ప్రజాదరణ పొందిన నరేంద్ర మోడీపై బిజెపి కార్యకర్తలపై ఒక జాతీయ పార్టీ అధ్యక్షుడు ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించు కోవాలని లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకులను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. రాజకీయ విమర్శలు విధానపరంగా ఉండాలి తప్ప వ్యక్తిగత దూషణలకు దిగడం సరైన విధానం కాదని పేర్కొన్నారు మోడీ పట్ల ప్రపంచ దేశాలే గర్వపడుతుంటే అది చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీపై కానీ బీజేపీ నాయకుల పై కానీ ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టె రామచంద్రం, మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, నాయకులు శక్తి కేంద్ర ఇన్చార్జ్ దుర్గం తిరుపతి ,సుధగోని సాయి గౌడ్ ,పిల్లి వెంకటి, మల్లవేని విజయ్ ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: రాము పిలుపు

**ఇల్లందకుంట ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ రాష్ట్ర మూడవ మహాసభలను విజయవంతం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో ఈ నెల 23, 24, 25 తేదీలలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభలు జరుగనున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా 23న భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా చర్చించి, వాటి పరిష్కారం కోసం తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, సీ2 + 50 శాతం లెక్కన అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు నిర్ణయించాలని మహాసభలో తీర్మానం చేయనున్నట్లు పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కరీంనగర్ జిల్లాలో వరి కోతలు ప్రారంభమై 20 రోజులు దాటినా, వడ్ల కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, రైతుల నుంచి వడ్ల కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



## అభివృద్ధి పనులు పరిశీలించిన డిఆర్ఎం

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి:** డివిజనల్ రైల్వే మేనేజర్ గోపాలకృష్ణ బుధవారం పెద్దపల్లి రైల్వే స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లో కొనసాగుతున్న పలు అభివృద్ధి మరియు నూతన నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. తెలంగాణ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్-నాగ్పూర్ ఎక్స్‌ప్రెస్, మైసూర్-జైపూర్ ఎక్స్‌ప్రెస్, వందే భారత్ ఎక్స్‌ప్రెస్, భగత్ కీ కోఠీ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు పెద్దపల్లి జంక్షన్‌లో ఆపే ఏర్పాట్లు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై డిఆర్ఎం గోపాలకృష్ణ సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, నందు కిషోర్ పాల్గొన్నారు.



## శ్రీ ప్రగతి లో గ్రాడ్యుయేషన్ డే

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ**

**రామడుగు, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** :రామడుగు మండలం గోపాలరావుపేట శ్రీ ప్రగతి పాఠశాలలో బుధవారం యాజమాన్యం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి రంగనాథ శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు, ఐఐటి ఫౌండేషన్ కోర్సులు మెరిట్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రాధా కృష్ణ, హెడ్ మాస్టర్ మునీందర్ రెడ్డి, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజీవ్ రహదారి హైవే పరిసర గ్రామాల్లో శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష*
- రోడ్డు పక్కన చెత్త పేరుకుపోకుండా కట్టుదిట్టమైన చర్యలు*



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ - 22 ప్రజా జ్యోతి;**రాజీవ్ రహదారి (హైవే) వెంట ఉన్న గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి, రోడ్డు పక్కన ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో *అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీ* తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,* రాజీవ్ రహదారి గర్రెపల్లి నుండి రామగుండం వరకు రోడ్డు పక్కన ఎక్కడా చెత్త వేయకుండా నిరంతరం శుభ్రత నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హైవే వెంట ఉన్న గ్రామాలు రోడ్డు పక్కల శుభ్రతను క్రమం తప్పకుండా నిర్వహించాలని, గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డు పక్కన చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు.నరేందర్,అధికారులు, పాల్గొన్నారు.



## మల్లిఖార్జున్ ఖర్గే వ్యాఖ్యలపై భగ్గుమన్న బిజెపి నాయకులు

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**తంగళ్ళపల్లి మండలంలో బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు తంగళ్ళపల్లి మండలంలో బీజేపీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ప్రధానిపై ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం అనైతికమని,ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ కసుగంటి రాజు,బీజేపీ జనరల్ సెక్రటరీ కోస్ని వినయ్,ఉపాధ్యక్షులు అంచ శ్రీనివాస్,జిందం సంతోష్,కనకాల రమేష్,గుర్రం మహేందర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కేంద్రాల ప్రారంభం

**ధర్మారం,ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి న్యూస్):**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ నంది మేడారం,ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్ ప్రారంభించారు.మండల పరిధిలోని పెరుకపల్లి, బంజేరుపల్లి,ఎర్రగుంటపల్లి, బొమ్మారెడ్డిపల్లి,బోట్లవనపర్తి, దొంగతుర్తి ,చింతలపల్లి, రచ్చపల్లి గ్రామాలలో ఈ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబడినట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా రైతులు తమ వరి ధాన్యాన్ని సులభంగా విక్రయించుకునే అవకాశం కలుగుతుందని, మధ్యవర్తుల సమస్యలు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి నాయకులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ రాజ్ కుమార్ విద్యార్థికి సైకిల్ బహుకరణ

ఘనంగా పాఠశాలలో ఉత్సాహంగా వార్షికోత్సవం



**ధర్మారం,ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి న్యూస్):**మండలంలోని బొమ్మారెడ్డిపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో వార్షికోత్సవం ఏడవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మరియు ఎఫ్ఎల్ఎన్ రీడింగ్ చాంపియన్ జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని పెసరి ఆరాధ్య అభినందన సభ ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి పోతు ప్రభాకర్, గ్రామ సర్పంచ్ దార రాజ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయి (పెద్దపల్లి) ఎఫ్ఎల్ఎన్ రీడింగ్ చాంపియన్ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన రెండవ తరగతి విద్యార్థిని పెసరి ఆరాధ్యను ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా మండల విద్యాధికారి విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందిస్తూ విద్యలో మరింత రాణించాలని సూచించారు.గ్రామ సర్పంచ్ దార రాజ్ కుమార్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా స్థాయి రీడింగ్ చాంపియన్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన పెసరి ఆరాధ్యను ప్రత్యేకంగా అభినందించి, ఆమెకు ప్రోత్సాహకంగా సైకిల్‌ను అందజేశారు. భవిష్యత్తులో కూడా క్రమశిక్షణతో చదువులో ముందంజలో ఉండి పాఠశాల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాంకరి నర్సయ్య,వార్డు సభ్యులు రాజరపు తిరుపతి, గడ్డం మహీపాల్ రెడ్డి ,ఎగ్గేలా సాగర్,మానాల లచ్చమ్మ, ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హఫీజ్ సయ్యద్ సమర్ధకులు మోడీ ని విమర్శించడం హాస్యాస్పదం

**చొప్పదండి, ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి):** అఫ్జల్ గురువును జి అని, హఫీజ్ సయ్యద్ ఓసామా బిన్ లాడెన్ ను గారు అని సంబోధించే కాంగ్రెస్ నాయకులకు మోడీ తీవ్రవాదిగా కనిపించడంలో ఆశ్చర్యమేమీ లేదని బిజెపి మండల అధ్యక్షుడు మొగిలి మహేష్ విమర్శించారు. చొప్పదండి మండల కేంద్రంలో బుధవారం భారతీయ జనతా పార్టీ చొప్పదండి రూరల్, అర్బన్ శాఖల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబాలాకోట్ , ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాకిస్తాన్ వైఖరిని రాహుల్ గాంధీ సోనియా గాంధీ మల్లికార్జున్ వైఖరి పై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారత రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీ కి స్థానం లేదని అర్థమైన కాంగ్రెస్ నాయకులు మతి చలించి మాట్లాడుతున్నారని, రేపో మాపో కాంగ్రెస్ దుకాణం మూసుకోవడం ఖాయమని దుయ్య బట్టారు.దేశంలో సమర్థవంతమైన ప్రతిపక్షం ఉండాలని ప్రజలు కోరుకుంటే కాంగ్రెస్ పార్టీ తీవ్రవాద సంస్థలకు అధికార ప్రతినిధిగా మారిపోవడం విచారకరమని, ఇప్పటికైనా విద్యార్థులు, యువజనులు, మేధావులు కాంగ్రెస్ అధిష్టానం వైఖరిని అర్థం చేసుకొని ఆ పార్టీని విడనాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కార్యదర్శి చేపూరి సత్యం, బిజెపి నాయకులు జిట్ట కుమార్ ,సంగ నరేష్ ,కొమ్ము రమేష్ , ఎడ్ల సురేష్ కోటెష్, శివశంకర్, జేందర్, , తిరుపతి, రమాదేవి ,అంజయ్య , రాజు , దామోదర్ రెడ్డి, సంపత్,దుశాంత్ రెడ్డి , శ్రీనివాస్, రాజేందర్,, శ్రీగాద సాగర్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డిపేట సబ్ స్టేషన్ తనిఖీ చేసిన సిరిసిల్ల ఎస్సీ వేణుమాధవ్

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని 1 32 కెవి విద్యుత్ సబ్స్టేషన్లు బుధవారము రాజన్న సిరిసిల్ల జిల్లా సూపర్డెంట్ వేణుమాధవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా సబ్ స్టేషన్ లో వివిధ విభాగాలను పరిశీలించి పనితీరును సిబ్బందికి పలు సూచనలు చేశారు దశా దిశా నిర్దేశం చేశారు. సబ్ స్టేషన్ లో పవర్ గ్రేడ్ ట్రాన్స్ఫార్మర్ల , ఆయిల్ లెవెల్స్, కూలింగ్ సిస్టర్ ను ఎస్సీగా క్షుణ్ణంగా పరిశీలించి వేసవి కాల దృష్ట్యా వినియోగదారులకు ముఖ్యంగా రైతులకు ఎలాంటి అవాంతరాలు లేకుండా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని అధికారులకు ఆదేశించాడు. పవర్ బ్రేకర్స్, బ్యాటరీ సిస్టమ్ ఆఫ్ కంట్రోల్ ప్యానెల్స్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, చిన్నపాటి లోపాలను వెంటనే సరిదిద్దాలని సూచనలు చేశారు.



## ప్రధానమంత్రి మోడీకి వెంటనే కాంగ్రెస్ చీఫ్ కార్గే క్షమాపణలు చెప్పాలి

**గంభీరావుపేట ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి);**

కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున కార్గే ఆర్ఎస్ఎస్ పై చేసిన వ్యాఖ్యలను గురించి మరియు దేశానికి సేవ చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పైన టెర్రరిస్ట్ అనే పదజాలంతో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే గారి మాటలను ఖండిస్తూ వారి దిష్టిబొమ్మ దహనాన్ని భారతీయ జనతా పార్టీ బుధవారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద కార్ గేమ్ దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారని, రమేశ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని అవమానించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నాయకులు రాజు రవీందర్ శ్రీనివాస్ దేవేందర్ యాదవ్ మల్లేష్ గౌడ్ ఎల్లం నరేష్ దేవరాజు నాయకులు పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధికి కృషి

**చొప్పదండి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో స్కూల్ అసిస్టెంట్ పసుపు నూరి శ్రీధర్ ఉద్యోగ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీధర్ అంకితభావంతో, పట్టుదలతో విద్యార్థుల నమోదు కొరకు పాఠశాల అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని పలువురు వక్తలు కొనియాడారు. విద్యాసాగర్రావు, గ్రామ సర్పంచ్ కర్ర సుమలత శ్రీనివాస్, మండల విద్యాధికారి జి.జ్యోతి, రిటైర్డ్ ఎంఈఓ మోహన్, డి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి, గట్టు శ్రీ వాణి, సముద్రాల అంజయ్య, మాధవరపు శారద, సంఘనపట్ల సురేందర్, బండేపల్లి మల్లికార్జున్, సుంకే ఉమాదేవి, సిఆర్పిలు సురేందర్, రమేష్, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ ముద్దసాని చిరంజీవి, డి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి, బి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్, దేవి శంకర్, శ్రీనివాస్, శ్రీనివాస్, జలంధర్, అజీమ్, రాగమై,సుధాకర్, జి. ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ మండ పం ప్రారంభించిన ఏమ్మెల్యే



**వేములవాడ,ఏప్రిల్,22:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణం లో 2వ బైపాస్ రోడ్ లో బుధవారం రోజున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు కళ్యాణ మండపం ప్రారంభించి నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ మండపం అన్ని విధాల పేదలకు మధ్యతరగతి వారికి కుల బంధువులందరికీ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు సమాజంలో వెనుకబడిన తరగతుల అణగారిన వర్గాల అభివృద్ధి కొరకు కుల సంఘాలు సమావేశ మందిరాలు కళ్యాణ మండపాలు ప్రభుత్వము ఆర్థిక ఆర్థిక సాయం చేసి నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు సమాజం లో అందరిని కలుపుకపోవడం వల్లనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ సంఘ నిర్మాణం కొరకు అహర్నిశలు కృషి చేసిన కుల పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు ఎప్పటికీ ఐక్యమత్యంగా సంఘ కార్యక్రమాలు చేపట్టడం కులములో పేద మధ్యతర గతి వారికి సహాయకారంగా ఉండాలని కోరారు

కార్యక్రమంలో మున్నూరుకాపు రాష్ట్రఅధ్యక్షులు కొండాదేవయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ కౌన్సిలర్లు తోటరాజు ఇప్పపులా మమత కొండ రాజశేఖర్ సిరిగిరిసంగీత తుమ్ మధు రామతీర్థపు హరీష్ మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థం రాజు సెస్ డైరెక్టర్ నామాల లక్ష్మిరాజము మాజీమున్సిపల్ చైర్మన్ నామాల ఉమా మున్నూరుకాపు జిల్లా అ ధ్యక్షులు బొప్ప దేవయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య జాతీయ కౌన్సిల్ మెంబెర్ చిలుక రమేశ్ జిల్లా ఉపాధ్యక్షులు నామాల పోచేట్టి రాష్ట్ర నాయకులు వరాలదేవయ్య ఉమ్మడి మున్నూరు కాపు వేములవాడ పట్టణ అధ్యక్షుడు ఇప్పపుల అజయ్ ,నియోజకవర్గ పటేల్ అధ్యక్షుడు సార శ్రీనివాస్ పట్టణ సంఘము కార్యవర్గం మ్రరిపల్లి మల్లేశం ఆకుల శ్రీనివాస్ నామాల శేఖర్ చిలుక దేవరాజ్ బోనాల శివ వరి లక్ష్మణ్ సోమినేని మహేష్ బుట్టి రమేశ జయరపు శ్రీధర్ ఉప్పుల దేవరాజ్ చేకూర్తి నవీన్ రైకణపేట అంజయ్య ఇప్పుపుల వినోద్ రామతీర్థ పు వెంకన్న కూరగాయల శంకరయ్య మున్నూరుకాపు కులబంధ వులు పాల్గొన్నారు



## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య.**

కొనరావుపేట,ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి)రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని నిజామాబాద్ వెంకటరావుపేట ,బావుసాయిపేట,వట్టిమల్ల , మరిమడ్ల, నిమ్మపెల్లి, కొండాపూర్, గ్రామాలలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను బుధవారం నాడు ప్రారంభించారు. రైతులు ధాన్యం తూకం వేసిన మూడు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు ముత్యాల శ్రీనివాస రెడ్డి, మాంధాల లింబయ్య, మేకల ప్రభాకర్ రెడ్డి, ఇస్లావత్ వాల్య నాయక్ ,బాసెట్టి నాగరాజు, అజీమ్ ఫాష, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ పాషా, వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్ లు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పోషన్ ఫఖ్ వన్ గ్రాడ్యుయేషన్ డే సంబరా లు

**వేములవాడ,ఏప్రిల్,22:ప్రజాజ్యోతి.**వేములవాడ రూలర్ అచ్చన్నపల్లి గ్రామం అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాన్లో గర్భవతులకు శ్రీ మంతాలు 6 నెలలు నిండిన పి ల్లలకు అన్నప్రాసన 5 సవత్సరాల నిండిన పిల్లలకు గ్రాడ్యూ యే షన్ డే సెలబ్రేషన్ జరిపి వారికీ ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగిం ది కార్యక్రమంలోఎంపిడిఓ కె శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సూపరవైజర్ సరిత సర్పంచ్ ఏన్ శంకర్ ఉపసర్పంచ్ డి తిరుపతి వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్ ఏల్ సులోచన ఆశ వర్కర్ కె పుష్పలత గర్భవతులు బాలింతలు పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు

## చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 22: (ప్రజా జ్యోతి)** రైతులకు ప్రభుత్వం సంపూర్ణ అండగా నిలిచి పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్పష్టం చేశారు. రైతులు ఎవరూ అధైర్యానికి గురికావద్దని, ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని ఆయన పిలుపునిచ్చారు.

సుల్తానాబాద్ మండలంలోని రైతులకు ఇప్పటికే రూ.16 కోట్లకు పైగా బోనస్ అందిందని, గత వర్షాకాలంలో రూ.8.71 కోట్ల బోనస్ ఇచ్చినట్టు తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రైతులు ప్రభుత్వం సూచించిన ప్రమాణాల ప్రకారం ధాన్యం సిద్ధం చేయాలని, ముఖ్యంగా 15 శాతం తేమ ప్రమాణం పాటించాలని సూచించారు. వడగళ్ల వానల నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గన్నీ సంచులు, కవర్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే ధాన్యానికి సంబంధించిన ధరల పట్టికలను కొనుగోలు కేంద్రాల్లో ప్రదర్శించాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ సీఈవోలు బూరుగు సంతోష్ సతీష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**సుల్తానాబాద్, ఏప్రిల్ 22: ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండలం లోని ఎంపీ యూపీఎస్ చిన్న బొంకూర్ పాఠశాలలో బుధవారం ఉదయం 10 గంటలకు వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ రాజయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన చెరుకు రామ్ రెడ్డి, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు సుచేత మేడం, ఉపాధ్యాయుడు సుధాకర్, పేరెంట్ అబ్బోజు సతీష్ పాఠశాల అభివృద్ధికి విరాళాలు ప్రకటించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటక ప్రదర్శనలు నిర్వహించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో వర్కిల్ల రాజయ్య పాఠశాల ఉపాధ్యాయులు ఆకుల కిషన్, శ్రీధర్ కుమార్, స్వప్న కుమారి, పరమేష్ పాల్గొన్నారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్న రైతుకు నిరాశే

**రైతులను మరోసారి మోసం చేసిన సీఎం రేవంత్**



**ముత్తారం, ఏప్రిల్ 22: (ప్రజా జ్యోతి)** అన్నదాతలు ఎంతో ఆశగా ఎదురుచూసిన రైతు బంధు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి రైతులను మోసం చేశారని ముత్తారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతు పెద్ది కిషన్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా పెట్టుబడి సాయం అందించక మొండిచేయి చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం నిలువునా ముంచిందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకున్నాడని, వ్యవసాయ సీజన్కు ముందే పూర్తి స్థాయిలో రైతుబంధు ఇచ్చిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు కానీ రేవంత్ రెడ్డి మాత్రం కోతలు పూర్తయ్యే సమయంలో రైతుబంధు ఒక ఎకరం వరకు ఇవ్వడం, అది అందరి రైతులకు పూర్తి స్థాయిలో ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. రైతులు సీఎం రేవంత్ తీరును గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# మంథనిలో ఆర్టీసీ జేఏసీ సమ్మె సక్సెస్

**డిపో ఎదుట బస్టాండ్ లో నిరసన నినాదాలు**



**మంథని, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వంలో ఆర్టీసీ పూర్తిగా విలీనం, ఉద్యోగ భద్రత, పెండింగ్ పిఆర్ సిల చెల్లింపు, యూనియన్ల పునరుద్ధరణ ముఖ్య ఎజెండాగా 32 డిమాండ్లతో ఆర్టీసీలో చేపట్టిన నిరవధిక సమ్మె మొదటిరోజు బుధవారం మంథని ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో విజయవంతమైంది.మంథని డిపో జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె భాగంగా కార్మికులంతా మంథని ఆర్టీసీ డిపో వద్దకు చేరుకొని 'హమారే మంగే నై దియే తో బస్సు క పయ్య నై చాలేగా' అంటూ నినాదాలు హోరేంతించారు. డిపో ఎదుట గేటు ధర్నా చేపట్టి ఆర్టీసీ బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ చేపట్టి బస్టాండ్ లో సైతం నినాదాలు చేస్తూ ప్రైవేట్ బస్సులు వెళ్లకుండా అడ్డుకున్నారు. మంథని డిపోలో 54 బస్సులు ఉండగా 21 అద్దె బస్సులు ఉన్నాయి అయితే ఉదయం వేళ 5 అద్దె బస్సులు ఇతర ప్రాంతాలకు వెళ్లాయి. దీంతో డిపో ఎదుట బస్టాండ్ లో కార్మికులు బస్సులు వెళ్లకుండా అడ్డుకున్నారు. మంథని సీఐ రాజు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు. బస్సులు బంద్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదే అదునుగా ప్రైవేటు వాహనదారులు అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని ఆర్టీసీ నేతలు స్పష్టం చేశారు. మంథని డిపో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ కేకేరెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్య, వైస్ చైర్మన్ ఖాదర్, కన్వీనర్ గంధం రమేష్, కో కన్వీనర్లు ఖుతుబుద్దీన్, జనార్దన్, సదయ్య, పోచయ్య, జేడీ నాయక్,



# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతామంటే ఊరుకోం



**హుజురాబాద్, ఏప్రిల్ 22, ప్రజా జ్యోతి :** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఊరుకునేది లేదని, వెంటనే డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి కృష్ణా రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం బిజెపి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాంతియుతంగా నిరసన చేపట్టిన బిజెపి శ్రేణులపై పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు దారుణమని మండిపడ్డారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన పర్యావరణ కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ప్రజలకు ఆరోగ్య నష్టం, రైతులకు పెద్ద నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే చిత్తనిల్వల వల్ల భూగర్భ జలాలు కలుషితం కావడం, పంటలు నష్టపోవడం, పశువులకు ఇబ్బంది కలిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూనుకొని ఇక్కడి ప్రాంతంలో అశాంతిని, అల్లకల్లోల్లాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. . ప్రజల మనోభావాలను అర్థం చేసుకోకుండా, గుర్తించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడం, ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. హుజురాబాద్ ప్రజలంతా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరుపై ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. డంపింగ్ యార్డ్ రద్దు విషయంలో కాంగ్రెస్ , బిఆర్ఎస్ రెండు పార్టీలు రాజకీయ డ్రామాలే చేస్తున్నాయన్నారు. . రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని మార్చుకొని ,డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, రద్దు చేయకపోతే పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. హుజురాబాద్ పట్టణంలో భారీ నిరసన ప్రదర్శన, రాస్తారోకో చేపట్టారు. బిజెపి శ్రేణులు చేపట్టిన రాస్తారోకోతో ఎక్కడికక్కడ వాహనాలు స్తంభించిపోయాయి. దీంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని చక్కదిద్దడానికి పోలీసులు రంగ ప్రవేశం చేసి నాయకులు కార్యకర్తలను చదరగొట్టే ప్రయత్నం చేయడంతో పోలీసులకు బిజెపి శ్రేణుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి మండల అధ్యక్షులు తూర్పాటి రాజు, పారుపల్లి కొండాల్ రెడ్డి, బైరెడ్డి రమణ రెడ్డి, కొలకాని రాజు, దొంతరవేణి రమేష్, ర్యాకం శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకి వినతిపత్రం సమర్పించిన తాపీ మేస్త్రీలు

**గంభీరావుపేట ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి);**గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంకు చెందిన తాపీ మేస్త్రి సంఘ సభ్యులు వారి భవన నిర్మాణం కోసం కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేల భాస్కర్ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రీలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామిని బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి వారికి భవన నిర్మాణం కోసం వినతి పత్రం అందజేయడం జరిగింది దానికి గాను వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించడం జరిగింది అని , ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రి సంఘ సభ్యులు జోగుగోపాల్ జోగు దేవయ్య బుద్ధుడ రాజయ్య రాజు పత్తిలం చింతల సంజీవులు మల్లేశం వెంకటన్న లు పాల్గొన్నారు.

## వైద్యుడు గుండెపోటుతో హఠాన్ మరణం

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని జీడి సురేందర్ మంగళవారం సాయంత్రం విధి నిర్వహణ లో ఉండగానే గుండెపోటుకు గురై బైంసా ల ఉద్యోగ నిర్వహణ చేస్తారు జీడి సురేందర్ వరంగల్ జిల్లాలోని కాకతీయ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. పెద్దపెల్లి ఆస్పత్రి తో పాటు కొన్ని ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారు .ఇద్దరు కూతుర్లు ఉన్నారు .ఆయన మరణం పట్ల ఎల్లారెడ్డిపేట లో కుటుంబ సభ్యులు తీవ్ర విషాద ఛాయలు, పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## గిరిజన విద్యార్థులకు 'బెస్ట్ అవైలబుల్ స్కూల్' ప్రవేశాలు

**జమ్మికుంట, ఏప్రిల్22 ( ప్రజాజ్యోతి ):**గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 202627 విద్యా సంవత్సరానికి "బెస్ట్ అవైలబుల్ స్కూల్" ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. జిల్లాకు ఐదు సీట్లు కేటాయించగా, 3, 5, 8వ తరగతుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. అర్హులైన ఎస్టీ విద్యార్థులు ఏప్రిల్ 22 నుంచి 29 వరకు దరఖాస్తులు పొందవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను అవసరమైన ధ్రువపత్రాలతో మే 7లోపు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలి. ఎంపిక ప్రక్రియ మే 14న లాటరీ విధానంలో నిర్వహించనున్నారు.మరిన్ని వివరాలకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని 95026 64044, 99599 14511 నంబర్లలో సంప్రదించవచ్చు.



## పాఠశాలల్లో గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో యుపిఎస్ గుండారం ,పిఎస్ దేవుని గుట్ట తండా పాఠశాలలో విద్యార్థులకు గాడ్జియేషన్ డే నిర్వహించి విద్యార్థి ప్రగతి పత్రాన్ని అందజేశారు. దేవుని గుట్ట తండాలోని ప్రధానోపాధ్యాయురాలు ప్రగతి పత్రాలతో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణాది శ్రీనివాస్ ,కిషను, లక్ష్మీ, రోజా, అంజలి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

### బీసీ కాలనీలోనిడబుల్ బెడ్ రూమ్ లోఅనర్హులను

## తొలగించి అర్హులకు న్యాయం చేయాలి

**మాజీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు**

**గంభీరావుపేట, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):**గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు పత్రికా సమావేశం నిర్వహించి, సింగర్ పంతులు మాట్లాడుతూ, బీసీ కాలనీలో పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లో జరిగిన పంపిణీలో అనర్హులను తొలగించి అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో జరుగుతున్న విజిలెన్స్ అధికారుల విచారణలో భాగంగా . బీసీ కాలనీలో 206 బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అర్హులకు అన్యాయం జరిగిందని విజిలెన్స్ అధికారులు తనను విచారించినట్లు తెలిపారు. అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందడమే తన లక్ష్యమన్నారు. తన హాయంలో జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ విషయము రెండు రోజుల్లో పూర్తి సమాచారము విజిలెన్స్ అధికారులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట డబ్బులు ఎవరు వసూలు చేసిన ప్రజా సమక్షంలో తెలియాల్సిందేనని, డబుల్ ఇండ్ల పంపిణీ పై విజిలెన్స్ అధికారులు జరుపుతున్న సమగ్ర విచారణకు తన వంతు పూర్తి సహకారము అందిస్తానని, అర్హులకు న్యాయం జరిగే వరకు కృషి చేస్తానని తెలిపారు.

## పాఠశాలకు రంగులు చేపించిన జితేందర్

**ఉపాధ్యాయుల, గ్రామస్తుల ప్రశంసలు..**

**ముత్తారం, ఏప్రిల్ 22: (ప్రజా జ్యోతి)** ముత్తారం మండలంలోని ఎంపీపీఎస్ పోతారం పాఠశాల అభివృద్ధికి చెల్కల జితేందర్ యాదవ్,కటకం శ్రీనివాస్ ల సహకారంతో ముందడుగు వేశారు. పాఠశాల మొత్తానికి వైట్ వాష్ వేయించినందుకు పాఠశాల భవనం తాజాగా మెరుగుపడటంతో విద్యార్థులకు శుభ్రమైన ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడిందని,గతంలో ఇదే పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన కటకం శ్రీనివాస్ పాఠశాలకు సైన్ బోర్డ్,20 ప్లేట్లు,20 కంపాస్ బాక్సులు అందజేసినందుకు గాను ప్రధానోపాధ్యాయులు సత్తయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్తయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజల సహకారం ఎంతో కీలకమని ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల అభ్యాసం పై సానుకూల ప్రభావం చూపుతాయని విద్యారంగానికి మద్దతిస్తూ చెల్కల జితేందర్,కటకం శ్రీనివాసులు చేసిన సేవలకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.







## ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

**సుల్తానాబాద్, ఏప్రిల్ 22: (ప్రజా జ్యోతి)** ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రత్యేక అధికారి ఎం. స్వప్న మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం కారణంగా భూమి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, గ్రీన్ హౌస్ ప్రభావంతో వాతావరణ మార్పులు తీవ్రమవుతున్నాయని పేర్కొన్నారు. భూకాలుష్యం మానవజాతికి భవిష్యత్తులో ముప్పుగా మారే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. సమస్యలను నివారించేందుకు పునరుత్పత్తి వనరుల వినియోగాన్ని పెంచాలని, చెట్ల పెంపకానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని "భూమిని కాపాడండి – శక్తిని ఆదా చేయండి" అనే అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం, నినాదాలు, పదజాలం, పద్యరచన పోటీలు నిర్వహించారు. అదేవిధంగా నాటికలు, పాటలు, నృత్య ప్రదర్శనలు, విత్తన బంతుల తయారీ, బట్ట సంచుల పంపిణీ, మానవహారం, చెట్ల నాటకం, ర్యాలీ, ప్రకృతి ప్రతిజ్ఞ వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎకో ఫ్రెండ్లీ ఉపాధ్యాయురాలు కె. లక్ష్మీతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ధర్మారంలో పోచమ్మ బోనాలు...

**కొనరావుపేట, ఏప్రిల్.22(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో చౌడాలమ్మ జాతర మహోత్సవం సందర్భంగా ఈరోజు పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్ళ మధ్య పురవీధుల నుండి తిరుగుతూ పోచమ్మ ఆలయానికి వెళ్లి మొక్కులు మొక్కి నైవేద్యాలు సమర్పించారు.





## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వీణవంక, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి ):**వీణవంక మండల కేంద్రంలో రైతులకు ఉపశమనం కలిగించేలా ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా రైతుల సమస్యలపై ప్రత్యేకంగా స్పందించిన ఆయన, ఎలాంటి కట్టింగ్స్ లేకుండా రైతుల ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయాలని మిల్లర్లు, సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. ట్రాక్టర్లకు జిపిఆర్ఎస్ అమరిక వంటి నిర్ణయాలు రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని పేర్కొంటూ, అలాంటి నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని సూచించారు. గతంలో అమలులో ఉన్న లోడింగ్, అన్లోడింగ్ విధానాన్నే కొనసాగించాలని తెలిపారు. దళారులను నమ్మకుండా ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు ఐకెపి కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, లోడ్ చేసిన ధాన్యాన్ని మిల్లర్లు ఆలస్యం చేయకుండా వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి మహేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాదాసు సునీల్, నల్లగొని సతీష్ గౌడ్, వార్డు సభ్యులు, అధికారులు, గ్రామ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట తహశీల్దార్ తండ్రి మృతికి జర్నలిస్టు సంఘం నాయకుల సంతాపం



**జమ్మికుంట, ఏప్రిల్22 ( ప్రజాజ్యోతి ):**జమ్మికుంట తహశీల్దార్ నల్లా వెంకట్ రెడ్డి తండ్రి నల్లా నారాయణరెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యలను జర్నలిస్టు సంఘం నాయకులు పరామర్శించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం గ్రామం లో టీడబ్ల్యూజేఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సౌడ మల్ల యోహాన్, టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఎండి కాజా ఖాన్ హాజరై నల్లా నారాయణరెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి దేవుడు ధైర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రచ్చ రవి కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## సాండ్ టాక్సీ ఏర్పాటు డిమాండ్‌తో కోర్కల్ గ్రామస్తుల ఆందోళన

**వీణవంక, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి ):**వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామంలో ఇసుక రీచ్‌లను తొలగించి సాండ్ టాక్సీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు గ్రామస్తులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఇసుక రవాణా వల్ల గ్రామంలోని రోడ్లు పూర్తిగా ధ్వంసమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. భారీ వాహనాల రాకపోకలతో దుమ్ము, పొగ ఎక్కువై గ్రామస్తులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామం నుంచి ఇసుక రాష్ట్రవ్యాప్తంగా తరలిస్తున్నప్పటికీ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం అన్యాయమని గ్రామస్తులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామస్తులకు ఉపాధి కల్పించేలా సాండ్ టాక్సీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామానికి అనుకూల నిర్ణయం తీసుకునే వరకు సమ్మె కొనసాగుతుందని, లేకపోతే ఆందోళన మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ, అనిల్‌తో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# కల్వల ప్రాజెక్ట్ చెక్ డ్యాంల పునరుద్ధరణకు త్వరలో శ్రీకారం





**వీణవంక, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి )** వీణవంక మండలంలోని రైతులకు ఎంతో కీలకమైన కల్వల ప్రాజెక్ట్, చెక్ డ్యాంల పునరుద్ధరణకు త్వరలోనే శ్రీకారం చుడుతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్, రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సచివాలయంలోని వారి ఛాంబర్‌లో కలిసి కల్వల ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, కల్వల ప్రాజెక్ట్ పునరుద్ధరణతో వీణవంక మరియు పరిసర మండలాల్లోని రైతులకు సాగు నీటి సమస్యలు తగ్గి, వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ముఖ్యంగా చెక్ డ్యాంల మరమ్మతులు పూర్తైతే భూగర్భ జలాలు కూడా పెరిగి రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. వినతిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను గుర్తించి త్వరలోనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ హామీతో ప్రాంత రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సాగునీటి సమస్యకు త్వరలో పరిష్కారం లభిస్తుందనే ఆశతో రైతులు ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు.



## సంకనపల్లిలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహణ

**వెల్గటూరు, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి న్యూస్):**ధర్మపురి నియోజకవర్గం ప్రాజెక్టు పరిధిలోని వెల్గటూర్ వన్ సెక్టార్‌లో సంకనపల్లి గ్రామంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అంగన్వాడి టీచర్ పద్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొదురుపాక పూజ సతీష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సెక్టర్ సూపర్వైజర్ స్వప్న మాట్లాడుతూ, పిల్లల్లో అధిక స్క్రీన్ టైమ్ వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను వివరించారు.తల్లిదండ్రులు మరియు సమాజం కలిసి పిల్లల్లో ఆరోగ్యకరమైన డిజిటల్ అలవాట్లను పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ పద్మను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోకల నారాయణ,గ్రామ పంచాయతీ కార్యదర్శి భీమన్న, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడి సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్




**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 22,ప్రజాజ్యోతి:**పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా టీవీఎస్ ఎక్స్ఎల్ వాహనాలు నడుపుతున్న వారిపై దృష్టి సారించి విస్తృత తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సంజీవ్,అంజయ్య ఆధ్వర్యంలో సిబ్బంది పలు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేశారు.సరైన పత్రాలు లేని 140 వాహనాలను గుర్తించి తాత్కాలికంగా సీజ్ చేశారు.సంబంధిత వాహనదారులపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లో వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించారు.ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి మాట్లాడుతూ, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.పట్టణంలో రోడ్డు భద్రతను మెరుగుపర్చేందుకు ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు.

## వోక్స్‌వాగన్ టైగున్ ఫేస్‌లిఫ్ట్ మోడల్ ప్రారంభం



**కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 22( ప్రజాజ్యోతి ):**కరీంనగర్ పట్టణంలోని కోతిరాంపూర్‌లో ఉన్న పీపీఎస్ మోటార్స్ వోక్స్‌వాగన్ షోరూమ్‌లో బుధవారం వోక్స్‌వాగన్ టైగున్ ఫేస్‌లిఫ్ట్ నూతన మోడల్ వాహనాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పడిశెట్టి వసంత భూమయ్య, మాసం గణేష్, ఆల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ బుర్ర సంజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కిమ్ ఫహద్, ప్రశాంత్, నారోజు రాకేష్ చారి, బద్దం ప్రవీణ్ రెడ్డి, మల్లేశం, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.అలాగే వోక్స్‌వాగన్ జనరల్ మేనేజర్ నాగార్జున రెడ్డి, క్లస్టర్ హెడ్ ప్రవీణ్ కుమార్ మరియు సిబ్బంది బద్రి లక్ష్మణ్, గుర్రం రాజు రెడ్డి, సైదులు, సంపత్ తదితరులు హాజరయ్యారు.

## తెలంగాణ జాగృతి పోస్టర్ ఆవిష్కరణ

**వేములవాడ,ఏప్రిల్,22:ప్రజాజ్యోతి.:**వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క కొత్తగా ఏర్పాటు చేయ బోయే నూతన రాజకీయ పార్టీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జ్ నూనె మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో వేములవాడ పట్ట ణం ఇంచార్జ్ తోట కనకయ్య చందుర్తి మండల ఇన్చార్జ్ సలెంద్ర నవీన్ కోనరావుపేట మండలం ఇంచార్జి కులేరు వినయ్ వేముల వాడ రూరల్ ఇంచార్జి తుమ్మల దిలీప్ తో కలిసి పోస్టర్ ఆవిష్కర ణ చేసిన తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షులు వర్ద సతీష్ కుమార్ కార్యక్రమంలో జాగృతి గంబీరావుపేట మండలం ఇంచా ర్జి కూరసురేష్ ఎల్లారెడ్డిపేట మం డలం ఇంచార్జి కదిరే భాస్కర్ గౌడ్ ముస్తాబాద్ మండలం ఇంచార్జి రమేష్ లక్ష్మణ్ మరియు జాగృతి నాయకులు నక్క రమేష్ గట్టు తి రుపతి మల్యాల స్వామి వావిలా ల మురళి వెలుపుల దుర్గయ్య తోట రాజు మార్వాడి దేవరాజు యమన్నపాపారావు తదితర నా యకులు పాల్గొన్నారు. పోడ వమే కాకుండా చెయ్యని తప్పుకు ఢిల్లీ లిక్కర్ స్కామ్లో ఇరికించి ఐ దు నెలలు అక్రమంగా జైలు పం పించి రాక్షస ఆనందం పొందడ మేకాకుండాఅక్కచెయ్యని తప్పుకు ఎలాంటి నోటీసులు లేకుండా బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది కానీ అక్క ఎ వరికి భయపడకుండా రాణి రుద్ర మలాగా రాష్ట్రంలోని 20 జిల్లాలు జనంబాట కవితక్క ఈనెల 25 ఏప్రిల్ 2026 రోజున మేడ్చల్ జిల్లా మునీరా బాద్ లోని అద్వయ కన్వెన్షన్ లో పెద్ద ఎత్తున లక్ష మందితో కొత్త పార్టీ ఆవిర్భావం చేయడానికి పూ ర్తి ఏర్పాట్లు చేశారు తెలంగాణ రా ష్ట్రంలో ప్రాంతీయ పార్టీలకు తా వు లేకుండా అన్ని జాతీయ పార్టీ లు ఉన్నాయి కాబట్టి ప్రజల కోరిక మేరకు కవితక్క ఇంటి పార్టీని తె లంగాణ జాగృతి పార్టీని ఏర్పాటు క్రమంలోవేములవాడనియోజకవర్గంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్ర మం చేయడం జరిగింది కాబట్టి వేములవాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద ఎ త్తున యువతి యువకులు వి ద్యార్థులు మహిళలు రైతులు ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సభను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చా రు